

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే శంకర్



**నందిగామ డిసెంబరు7,ప్రభాతవార్త:** మృదుస్వభావి, జనహృదయనేత షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎఐసిసి అధినేత్రి సోనియాగాంధీని కలిసి ఆమె ఆశీర్వాదం తీసుకు న్నారు. గురువారం హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో తెలం గాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం ప్రమాణస్వీ కారోత్స వానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. భారీ బహిరంగ సభకు విచ్చేసిన ఆమెకు వీర్లపల్లి రెండు చేతులు జోడించి వినంమ్రపూర్వకంగా శిరస్సు వంచి నమస్కరించగా ఆమె ప్రతి నమస్కారం చేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు దక్కిన అరుదైన గౌరవాన్ని హర్షిస్తూ షాద్‌నగర్ నియోజకవర్గం లో హాట్‌టాపిక్‌గా మారింది.

## ఆరు గ్యారంటీలు పక్క అమలు చేస్తాం : కావలి చంద్రశేఖర్



స్వీట్లు పంచిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్

**షాబాద్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఆరు గ్యారంటిలను పక్క గా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ అన్నారు. గురువారం రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హైతాబాద్‌లో స్వీట్లు పంచి పెట్టి సం బురాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, పొన్న జయమ్మవెంకట్‌రెడ్డి, హైతాబాద్ ఉప సర్పంచ్ చంద్రారెడ్డి, నాయకులు అత్తెలి శ్రీనివాస్‌రెడ్డి, సుభా ష్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, పోచ య్య, రవి, కిషన్, ముబీన్, నర్సింలు తదితరులు ఉన్నారు.



నారాయణపూర్ బిఆర్ఎస్ నాయకులు రెండోసారి గెలుపొందిన ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన దృశ్యం

## ఎమ్మెల్యే మల్లారెడ్డికి అభినందనలు

**శామీర్‌పేట, డిసెంబరు 7, ప్రభాతవార్త**

మేడ్చల్ ఎమ్మెల్యేగా రెండోసారి గెలుపొందిన మాజీ మంత్రి సిహె చ్ మల్లారెడ్డిని ఎంసిపల్లి మండల, నారాయణపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు వెళ్లి మర్యాదపూర్వకంగ కలిసి అభినందనలు తెలియజేశారు. మూడుచింతలపల్లి మండలంలోని నారాయణపూర్ గ్రామం నుంచి మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంకు వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేశారు. రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందటం పట్ల వారు హర్షం వ్యక్తం చేసి మేడ్చల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందనుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ గ్రామ సర్పంచు యు.రాంచంద్రయ్య, మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుద్ధి అంజనేయులు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు బి.లక్ష్మయ్య, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు ఎం. సురేశ్‌గౌడ్, గ్రామ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కె.రాజు, ప్రధాన కార్యదర్శి కమ్మరి శ్రీను, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, దశరథ, ప్రవీణ్, ప్రకాశ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్కి నర్సింహులు గౌడ్‌కు అరుదైన గౌరవం



అవార్డు అందుకుంటున్న అక్కి నర్సింహులుగౌడ్

**కొత్తూర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కవి అక్కి నర్సింహులుగౌడ్‌కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్ శంకర్ మఠ్‌లో తెలంగాణ తెలుగు భాషా పరిర క్షణ సంస్థ వారు నిర్వహించిన కార్తీకమాస వైశిష్ట్యం కవిసమ్మేళనంలో కవి నర్సింలుగౌడ్ పాల్గొన్నారు. ప్రముఖ కవుల, ఆధ్యాత్మికవేత్తల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కవి నరసింహాగౌడ్ మాట్లాడుతూ.... ఇలాంటి మహోత్తమైన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం తనకు లభించినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు బడేసాబ్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అనంతలక్ష్మి, ప్రముఖ సంస్కృత పండితులు రాములు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త భైరాంగిప్రభు, ప్రముఖ కవయిత్రి రాధాకుసుమ తదితరులు ఉన్నారు.

## నూతన సిఎం రేవంత్‌రెడ్డికి టిజిఓ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ యూనియన్ శుభాభినందనలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 7, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఎ.రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగ టిజిఓ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ యూనియన్ నాయకులు శుభాభినందనలు తెలియజేశారు. టిజిఓస్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. నరహరిరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.రాంచందర్, కోశాధికారి వి.శ్రీరామ్, సంఘ సభ్యులు సిఎం రేవంత్‌రెడ్డికి హారిక శుభాకాంక్షలు తెలియజేశారు. సిఎం రేవంత్‌రెడ్డి నూతన ప్రభుత్వంలో కొలువుధీరిన మంత్రులకు కూడ యూనియన్ తరపున శుభా కాంక్షలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నూతన ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పాటు పడుతుందని, ప్రభుత్వం ఉద్యోగులకు మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖను మరింత పటిష్టం చేసేందుకు నూతన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కూడ వారు ఆకాంక్షను వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వానికి తమ పూర్తి సహకారం ఉంటుందని వారు పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డును అందుకున్న డిఇఓ విజయకుమారి

**అభినందించిన పిఆర్‌టియు తెలంగాణ జిల్లా శాఖ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 7, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ.విజయకుమారికి జాతీయ స్థాయిలో ఇన్నోవేషన్ అవార్డును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా అందుకోవటం జిల్లా పిఆర్‌టియు తెలంగాణ శాఖ అధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామరెడ్డిలు, మరి కొందరు పాల్గొని ఆమెను సన్మానించి అభినందించారు. గురువారం మేడ్చల్ జిల్లా డిఇఓ విజయకుమారిని కలిసి వారు అభినందనలు తెలియజేశారు. దీనిలో వారితో పాటు పిఆర్‌టియు తెలంగాణ శాఖ మల్కాజ్‌గిరి మండల అధ్యక్షులు టి.శ్రీనివాస్‌రావు, కాప్రా మండల అద్యక్షులు ఎన్.మల్లేశం లు కలిసి డిఇఓకు శుభాకాంక్షలు తెలిపారు.



విజయకుమారిని సన్మానించి అభినందించిన జిల్లా పిఆర్‌టియు తెలంగాణ శాఖ అధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామ్‌రెడ్డి

# గ్రామపంచాయతీ ఎన్నికలకు సిద్ధం చేస్తున్న అధికార యంత్రాంగం

### మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 61 గ్రామపంచాయతీలు

### 606 వార్డులు.. ఎన్నికల కోసం కసరత్తులు షురూ..

### వచ్చే ఫిబ్రవరి 1వ తేదీతో సర్పంచు, వార్డుసభ్యుల ఐదేళ్ల పదవీకాలం పూర్తి




అలియాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయ భవనం దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 7, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీల సర్పంచు, వార్డుసభ్యుల ఐదేళ్ల పదవీ కాలం వచ్చే 2024 ఫిబ్రవరి1వ తేదీతో ముగుస్తున్నందున ఎన్నికలు నిర్వహించటానికి అధికార యంత్రాంగం సిద్ధం అవుతుంది. అయితే రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వాహణకు ఏర్పాట్లు చేయటానికి ఉత్తర్వులు కూడ ఈ నెల 4వ తేదీన జారీ చేసింది. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ 61 గ్రామపంచాయతీలు ఉండగ, 606వార్డులు ఉన్నాయి. వీటికి ఎన్నికలు నిర్వహించటానికి సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జిల్లాల కలెక్టర్లకు గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఉత్తర్వులు కూడ అందినట్లు సమాచారం. పోలింగ్ కేంద్రాల, పోలింగ్ అధికారుల, సిబ్బంది ఏర్పాటుకు జిల్లా పంచాయతీ సంబంధిత అధికారులు ఇప్పటికే వివరాలు సేకరించినట్లు తెలుస్తుంది. అయితే గ్రామపంచాయతీల సర్పంచు, వార్డుసభ్యుల పదవులకు ఎన్నికలు జరగనున్నందున ఓటర్ల, పోలింగ్ కేంద్రాల వివరాలు సమీకరించినట్లు స్పష్టం అవుతుంది. మూడు నెలలోపే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయటానికి కసరత్తులు చేపడుతున్నట్లు తెలుస్తుంది. ఒక పోలింగ్ కేంద్రంలో 200 ఓటర్ల వరకు ఒక పోలింగ్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక పోలింగ్ ఆఫీసర్, 201నుంచి 400వరకు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ ఆఫీసర్లు, 401నుంచి 650వరకు ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ ఆఫీసర్ల ఏర్పాటు చేయటానికి నిర్ణయించారు. ఒక వార్డులో 650మంది ఓటర్ల కంటే ఎక్కువగ ఉంటే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని సూచించినట్లు స్పష్టం అవుతుంది. పోలింగ్ అధికారులను, సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులకు కేటాయించనున్నారు. ఎన్నికల ఆర్‌ఓలను కూడ నియమించటానికి జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తర్వులు జారీ కానున్నట్లు స్పష్టం అవుతుంది. అయితే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆ చట్టం ప్రకారం ఐదేళ్ల పదవీ కాలం ముగిసిన వెంటనే ఎన్నికలు నిర్వహించటానికి అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉన్నందున అదే విధంగ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వాహణకు సంబంధించి జిల్లా స్థాయి, డివిజనల్ స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయిలో సంబంధిత పంచాయతీ అధికారులు అందరు కూడ ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ఏర్పాట్లను చేయటానికి సిద్ధం అవుతున్నట్లు చెప్పవచ్చు. ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు విషయంపై సంబంధిత అధికారులు వివరాలు సమీకరిస్తూ తగు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తుంది. రెండ నెలలలోపే సర్పంచు, వార్డుసభ్యుల ఐదేళ్ల పదవీ కాలం ముగియనున్నందున ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ఏర్పాట్లు సంబంధిత అధికారులు సిద్ధం చేస్తున్నట్లుగ స్పష్టం అవుతుంది.

# నియంత పాలనకు స్వస్తి.. ప్రజా పాలనకు నాంది

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన శంకర్



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :** సామాన్య ప్రజలను అష్టకష్టాలు పెట్టి నియంతలా కొనసాగించిన బీఆర్ఎస్ పాలనకు స్వస్తి చెపుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు తన ప్రమాణస్వీకారంతో ప్రజా పాలనకు నాంది పలికారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నాయకుడు ప్రజల కష్టాలు తీర్చేలా ఉండాలి కాని ప్రజలను అడ్డుకునేలా బారికేడ్స్, గ్రిల్స్ ఏర్పాటు చేసి వారిని ఇబ్బందులకు గురిచేయొద్దనే ఉద్దేశ్యంతో ప్రగతి భవన్ వద్ద వాటిని తొలగించడం జరిగిందని ఆయన అన్నారు. గురువారం ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, జడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి తదితర నాయకులు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకరం అనంతరం సీఎం ఛాంబర్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినికి ప్రత్యేకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో ప్రత్యేకంగా మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణరాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కళలు కన్న ఇందిరమ్మ రాజ్యం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాబోతుందని, ప్రజల కష్టాలు తీరబోతున్నాయని ఆయన అన్నారు. గత 10 ఏళ్లుగా ప్రజలు తమ కష్టాలు చెప్పుకోవడానికి ప్రగతి భవన్‌కు వస్తే వారిని భా రీకేడ్లతో, గ్రిల్స్‌లో అడ్డుకొని బీఆర్ఎస్ నియంత పాలన చేసిందని, మన ముఖ్యమంత్రి ఆ నియమాలకు స్వస్తి చెబుతూ ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి వాటిని తొలగించారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట ఇస్తే ఆమాట నిల బెట్టుకుంటారని అందుకే ఎన్నికల ముందు ప్రభుత్వం వస్తే మొ దట నీకే ఉద్యోగం ఇస్తాన అని మరుగుజ్జు యువతికి మాట ఇవ్వడంతో ఆమాటనే ప్రమాణస్వీకరం రోజే నిలబెట్టుకున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీల పై మొదటి సంతకం చేయడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు.

# పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై అధికారుల ముందస్తు చర్యలు

### వచ్చే నెలతో ముగియనున్న పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం

**కందుకూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగింపు దశకు రావడంతో తదుపరి కార్యాచరణపై ఉన్నతాధికారుల సూచనల మేరకు సంబంధిత అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. గ్రామాల వారిగా ఉన్న సర్పంచ్‌ల, వార్డు మెంబర్‌ల రిజర్వేషన్‌లు, గతంలో ఉన్న ఓటర్లు, ప్రస్తుతం ఉన్నఓటర్లు సంఖ్య, ఓటర్ల సంఖ్య పెరిగితే వార్డుల సంఖ్య ఎక్కువ చేయవలసి ఉంటుందా అనే సమాచారాన్ని అధికారులు పంచాయతీల నుండి సేకరిస్తున్నారు. అదువిదంగా గ్రామాల వారిగా ఉన్న పోలింగ్ కేంద్రాల సంఖ్య దానికి కావలసి పోలింగ్ సిబ్బంది వివరాలు ఆయా బూతులలో వసతిసౌకర్యాలు అనువైన స్థలాలు వంటి వాటిపైన అధికారులు సమాచారం సేకరిస్తున్నారు, మండల పరిదిలో 35 గ్రామపంచాయతీలు ఉండగా 312 వార్డులు ఉన్నాయి, మండలంలో ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా విడుదలైన ఓటర్ల జాబితా ప్రకారం 51,040 ఓట్లు ఉన్నాయి. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే ఓట్ల సంఖ్య పెరిగినట్లు తెలుస్తుంది. మండల పరిదిలో ఉన్న 35 గ్రామ పంచాయతీల రిజర్వేషన్‌లు 16 అన్‌రిజర్వ్ చేయగా ఎస్‌సి కేటగిరి కింద 8, బిసి కేటగిరికింద 6, ఎస్‌టి కేటగిరికింద 5 స్తానాలచొప్పున కేటాయించడం జరిగింది. అదేవిదంగా పంచాయతీ వార్డుల వారిగా రిజర్వేషన్ ప్రక్రియ జరిగింది. పంచాయతీల పదవీ కాలం జనవరి చివరినాటికి పూర్తికావస్తుండగా ఎన్నికల నిర్వహనకోసం అధికారయంత్రాంగం కార్యాచరణ చర్యలు చేపడుతుండగా రిజర్వేషన్‌ల ప్రక్రియలో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటాయ అన్న ప్రశ్న అధికారులను అలోచనలో పడేసింది. గత ఎన్నికల సందర్భంగా జరిగిన రిజర్వేషన్‌లు రెండు పర్యాయాలు అమలులో ఉంటాయని వార్తలు వెలువడ్డాయి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రక్రియ సమంజసంగా లేదని దతమాశా పద్ధతిన బిసిలకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బిసి కేటగిరికి రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామని ప్రకటించడం జరిగిందని అనుకున్న విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. స్తానిక సంస్థలు పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగింపుదశకు చేరుకుంది ఈ సమయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రకటించిన విదంగా రిజర్వేషన్‌లలో మార్పులు చేర్పులు చేయాలంటే చట్ట సభలద్వారా చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అధి జరగాలంటే సమయం తీసుకుంటుంది. ఈ విషయమై సట్ట సభల ఆమోదం పొందాలంటే శాసనసభలో అధికార పార్టీకి అవుసరమైన సంఖ్యాబలం ఉన్నా శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీకి అనుకున్న బలం లేదు. ఈ సమయంలో రిజర్వేషన్‌ల సవరణ జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని తెలుస్తుంది. సత్వరం పంచాయతీలకు ఎన్నికలు జరిగితే పాతరిజర్వేషన్‌ల ప్రకారం జరుగుతాయని రిజర్వేషన్ ప్రక్రియలో మార్పులు జరగాలంటే గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం పూర్తయిన తరువాత ప్రత్యేక అధికారుల పాలన పెట్టి సమయం కోసం వేచిఉండి రిజర్వేషన్‌ల సవరణల ప్రక్రియ చేపట్టిన తరువాత ఎన్నికలు నిర్వహించవలసి ఉంటుందని ఈ విషయంలో ప్రభుత్వం ఏమి నిర్నయం తీసుకుంటుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగాఉంది.

నిబంధనల మేరకు అధికార యంత్రాంగం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ చేపడుతుండగా గ్రామాలలో రాజకీయ పార్టీల నాయకులు అశావహులు పోటీలో నిలవడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నేనుసహితం అన్నట్లు తమ అనుయాయులతో చర్చలు మొదలుపెట్టారు. ఎన్నికలంటు వస్తే ఎంత ఖర్చు ఉంటుంది ఇటీవల జరివల జరిగిన శాసన సభ ఎన్నికల సమయంలో ఆయా పార్టీల నాయకులే ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి పెద్దమొత్తంలో ఖర్చుచేయడం జరిగింది. పంచాయతీ ఎన్నికలలో ఇంకా ఓటర్లుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు పెరుగుతుందని ఆయా గ్రామ పంచాయతీల అదాయ వనరుల సర్పంచ్‌కు ఉండే విలువ వంటివి పరిగణలోకి తీసుకుని నాయకులు ఎన్నికల సమరానికి సమాయత్త మవుతున్నారు. గత ఎన్నికలలో గెల్చినవారు పదవీ విలువను తెలుసుకుని మళ్లీ పోటీచేయడానికి ఉవ్విలూరుతుండగా గతంలో ఓడినవారు ఈసారి ఎలాగైనా గెలవాలని ప్రణాళికలు రచిస్తున్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది దాని ప్రభావం ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపవచ్చని పరిశీలకుల వాదనగా వినిపిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.



ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

## పోరాట యోధుడికి పట్టాభిషేకం

### తెలంగాణా సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

### కొడంగల్ నుంచి భారీగా తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు

**కొడంగల్,డిసెంబర్ 7ప్రభాతవార్త :** అందరు అనుకున్న నాయకుడికే అదిష్టానం ఒకే చెప్పడంతో ప్రజా అమోదం పొందిన ప్రజా ప్రతినిధికే తెలంగాణా పగ్గాలు అప్పగించడంతో పోరాట యోధుడికే పట్టాభిషేకం జరిగింది. గురువారం హైద్రాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ,ఏఐసీసీ అద్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డికె.శివకుమార్‌లతో పాటు ఆయా రాష్ట్రాల సీఎం హజరైయ్యారు. మధ్యాహ్నం 1:04 గంటలకు కొడంగల్‌తో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన అశేష జనవాహిన మధ్య రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ సమక్షంలో తెలంగాణా 2వ ముఖ్యమంత్రిగా కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. రేవంత్‌రెడ్డి అను నేను అంటూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ప్రజలు హర్షద్వనాలు మిన్నంటాయి. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతు నిరుద్యోగుల పక్షాన, అమరవీరుల పక్షాన నన్ను నమ్ముకున్న ప్రజలకు అండదండాలు ఉంటాయని, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ప్రజల హర్షాతిరేకాల ద్వనులు వినిపించాయి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కొడంగల్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నాడు తెలుగుదేశం పార్టీలో ప్రతిపక్ష హోదాలో ఎలాంటి అధికారం లేకపోయినప్పటికి కొడంగల్‌ను ఎంతో అభివృద్ధి పథంలో తీసుకుపోయిన రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో కొడంగల్‌ను ఏ తీరులో అభివృద్ధి చేస్తారోనని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కాగా సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, మద్దూర్, కోస్గీ, గుండుమాల్, కొత్తపల్లి, దుద్యాల మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్‌రెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్ళారు.

## శామీర్‌పేటలో కోతుల బెడద తీర్చాలి



కోతుల సమస్యను పరిష్కరించాలని స్థానికులు పంచాయతీ కార్యదర్శి మౌనికకు వినతిపత్రాన్ని అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 7, ప్రభాతవార్త** శామీర్‌పేట గ్రామంలో కోతులు విపరీతంగ ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వెంటనే వాటిని తరలించటానికి తగు చర్యలు తీసుకోవాలని శామీర్‌పేట గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనికకు స్థానిక నాయకులు, పలువురు ఫిర్యాదు చేశారు. గ్రామంలో వార్డులలో, బస్తీలలో కోతులు సంచరించటం వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, కొంత మంది పిల్లలను గాయపరుస్తున్నాయని అన్నారు. అదే విధంగ కుక్కలు కూడ సంచరించటం అధికంగానే ఉన్నట్లు వాటిని గ్రామంలో సంచరించకుండ తగు చర్యలు గ్రామపంచాయతీ నుంచి తీసుకోవాలని పలువురు నాయకులు, గ్రామస్థులు కోరారు. గ్రామ నాయకులు బి.శివ, ఎం.శ్రీకాంత్, డి.పవన్, ఎండి ఇలియాస్, డి.బాల్‌రాజ్‌గౌడ్, వై.అంజనేయులు, జి.కృష్ణ, పోచయ్య, నర్సింలు, మరి కొందరు పాల్గొని పంచాయతీ కార్యదర్శి మౌనికను గ్రామపంచాయతీలో కలిసి వినతిపత్రం అందజేసి ముందుగ కోతుల బెడదను తీర్చాలని, కుక్కల సంచరించటాన్ని కూడ అరికట్టాలని వారు కోరారు.

## ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉద్యోగులకు అభినందనలు

**టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 7, ప్రభాతవార్త**

ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉద్యోగులను మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ అభినందనలు తెలియ జేశారు. అదే విధంగ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఎ.రేవం త్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించటం పట్ల ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్‌లోని ఉద్యోగులందరి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టె ప్రతి కార్యక్రమాన్ని సమర్ధవంతంగ క్షేత్రస్థాయిలో అమలు చేయటంలో పూర్తి సహకారం ఉంటుందని రవిప్రకాశ్ పేర్కొన్నారు.

## అదృశ్యమైన మహిళ మృతదేహం లభ్యం

**విచారణ ముమ్మరం చేస్తున్న పోలీసులు**

**తాండూరు, డిసెంబరు 7, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో గత వారం రోజుల క్రితం అదృశ్యమైన మహిళ మృతదేహం లభ్యమైంది. ఇందుకు సంబంధించి తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుల్బర్గా జిల్లా మద్కల్ గ్రామానికి చెందిన సర్వాబి తాండూరులో అడ్డాకూలిగా పనిచేస్తుంది. గత నవంబరు 29న తాండూరు పట్టణంలోని శాంత్‌మహల్ చౌరస్తాలో అడ్డమీదికి పని నిమిత్తం వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త మహమూద్ ఈ నెల 1న తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేప ట్టారు. విచారణలో భాగంగా పోలీసులు సీసీ పుటేజీని పరిశీలించగా పట్టణంలోని శాంత్‌మహల్ చౌరస్తాలోని కూలీల అడ్డామీద సర్వాబి అనే మహిళను ధారూర్ మండలం అలిపూర్ గ్రామానికి చెందిన కిష్టప్ప ఇందిరా చౌక్ వైపు తీసుకువెళ్లి పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో గురువారం పెద్దేముల్ మండలం తట్టేపల్లి అడవి ప్రాంతంలో అదృశ్యమైన మహిళ సర్వాబి కుల్లిన మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అయితే, అనుమానితుడిగా ఉన్న కిష్టప్పను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సీఐ రాజేందర్‌రెడ్డి వెల్లడించారు.



# కిక్కిరిసిన ఎల్బీస్టేడియం

**-నేతల ప్రమాణస్వీకారాలతో సందడి -వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు రాక**
**-నగరమంతా కటౌట్లు, హోర్డింగ్‌లు -మెట్రోరైళ్లలోనూ కిక్కిరిసిన జనం -పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం**

**హైదరాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి, మంత్రులు ప్రమాణస్వీకార కార్యక్రమాల నేపథ్యంలో గురువారం నగరమంతా సందడి వాతావరణం నెలకొంది. ఎల్బీస్టేడియంతో పాటు నగరంలోని మెట్రో పిల్లర్లు, ప్రధాన కూడళ్లవద్ద కాంగ్రెస్ పార్టీ జెండాలు కళకళలాడాయి. తెలంగాణ రాష్ట్రానికి నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ పెద్దఎత్తున కటౌట్లు ఏర్పాటు చేశారు. అలాగే రాష్ట్రం నలు మూలల నుంచి వేలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎల్బీస్టేడియంకు తరలివచ్చారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కళారూపాలను కళాకారులు ప్రదర్శిస్తూ, నృత్యాలు, కోలాటాలు ఆడుతూ, దరువు వేస్తూ ముందుకు సాగారు. ధూం ధాం సంబరాలతో ఎల్‌బి స్టేడియం, బషీర్‌బాగ్ చుట్టు ప్రక్కల ప్రాంతాలు దద్దరిల్లాయి. ఒగ్గు, డోలు, పోతరాజుల నృత్యాలు సందడి చేశాయి. మహిళలు బోనాలతో స్టేడియంలోకి ప్రవేశించారు. స్టేడియం చుట్టూ భారీ కటౌట్లు, హోర్డింగ్‌లతో నిండిపోయింది. కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలను, తమ అభిమాన నాయకుల చిన్న సైజ్ కటౌట్లను చేబూని సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, రేవంత్‌రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినదించారు.

**స్టేడియం చుట్టూ ఎల్‌ఈడీస్క్రీన్‌ల ఏర్పాటు ..**
స్టేడియం చుట్టుప్రభుత్వం ఎల్‌ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయడంతో ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని కార్యకర్తలు తిలకించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు గుంపులు, గుంపులుగా స్టేడియం వద్దకు చేరుకున్నారు. ప్రమాణస్వీకార మహోత్సవానికి రేవంత్‌రెడ్డి, ఎఐసిసి అగ్రనేత సోనియాగాంధీ, ఓపెన్ టాప్ జీపులో తరలివచ్చారు.
వేదికపైన రాష్ట్ర గవర్నర్ తమిళిసైసౌందర్‌రాజన్, రేవంత్‌రెడ్డితో ప్రమాణస్వీకారం 'రేవంత్‌రెడ్డి అనే నేను' అని మొదలు పెట్టగానే ఎల్‌బి స్టేడియం దద్దరిల్లింది. అంతేకాకుండా ఎల్‌ఈడి స్క్రీన్‌ల వద్ద తిలకిస్తున్న కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున రేవంత్, రేవంత్ అనే నినాదాలు మిన్ను మిట్టాయి. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రసంగానికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. కార్యకర్తలు ఈలలు, చప్పట్లు కొట్టారు. అనంతరం సోనియాగాంధీకి రేవంత్‌రెడ్డి, ఆయన సతీమణి పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తన కుమార్తెను పరిచయం చేశారు. రేవంత్ మనవడి బుగ్గను సోనియాగాంధీ నిమిరారు.

**కిక్కిరిసిన మెట్రో స్టేషన్ స్టేషన్లు**
సిఎం,మంత్రుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి వివిధ జిల్లాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఎల్బీస్టేడియానికి భారీగా తరలివచ్చారు. రోడ్లపైట్రాఫిక్ జాం కావడంతో పలువురు నాయకులు, కార్యకర్తలు మెట్రోరైళ్లలో ఎల్బీస్టేడియంకు చేరుకున్నారు. దీంతో ఎల్బీనగర్ -అసెంబ్లీ, మియాపూర్ -అసెంబ్లీ రూట్లలో మెట్రోరైళ్లు ఫుల్ అయ్యాయి. కొంత మంది ట్రేన్‌లో జాగా లేక ఫ్లాట్‌ఫాంలపైనే నిలబడి ట్రైన్‌లకోసం ఎదురు చూశారు. అలాగే ప్రమాణస్వీకారం పూర్తయ్యాక కూడా మెట్రోకు కాంగ్రెస్ శ్రేణుల తాకిడి తగ్గలేదు. వివిధ స్టేషన్లలో కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్‌రెడ్డికి అనుకూలంగా నినాదాల చేస్తూ సందడి చేశారు.

**స్టేడియం చుట్టుట్రాఫిక్ జామ్..**
ఎల్‌బి స్టేడియంలో సిఎం మంత్రుల ప్రమాణస్వీకారం సందర్భంగా ఆ ప్రాంతమంతా పెద్దఎత్తున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావం నగరంలోని ఆనేక ప్రాంతాలపైన పడింది. ఈనేపథ్యంలో స్టేడియంలోకి వచ్చేందుకు గవర్నర్ తమిళసై, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేలతోపాటు ఎమ్మెల్యేలు, వివిఐపిలు సైతం ఎంతో కష్టం మీద లోనికి ప్రవేసించవలసి వచ్చింది. ట్రాఫిక్‌ను దారి మళ్ళించడం జరిగిందని పోలీసులు బుధవారం ప్రకటించినప్పటికి ఆయా ప్రాంతాల్లో ఏమాత్రం వాహనాల రద్దీ తగ్గలేదు. ఎప్పటిలాగే వేలకోద్ది వాహనాలు లక్డీకాపూల్, నాంపల్లి, మాసఫ్‌ట్యాంక్, అబిడ్స్, బషీర్‌బాగ్ చౌరస్తా, లిబర్టి, హిమా యత్ నగర్ తదితర ప్రాంతాలలో చిక్కుకు పోయాయి.



# కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించిన ఎంఆర్‌పిఎస్

**సైఫాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం సంపూర్ణంగా మద్దతు ప్రకటించింది. గురువారం ఎల్‌బి స్టేడియంలో సిఎంగా రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా సంఘం అభినందనలు తెలియజేసింది. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్ముల సంపత్‌మాదిగ, సుంకుసాల సంపత్ మాదిగ తదితరులు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఎన్నికల మ్యా నిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దగా చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఎస్సీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌ల శాతాన్ని 18కి పెంచాలన, వర్గీకరణకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి కేం ద్రంపై వత్తిడి తీసుకురావాలని, దళితులను పారిశ్రామికవేత్తలుగా మార్చడానికి ఆర్థిక సహాయం కింద ప్రకటించిన విధంగా 12లక్షల పథకాన్ని అమలు చేయాలని. జనాభా దామాషా ప్రకారం మంత్రి వర్గంలోనూ, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. మొట్టమొదటి నుంచి దళితులు కాంగ్రెస్ పార్టీ పక్షానే ఉన్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వీరన్న, గడిపే కుమార్, కొమ్ముల శ్రీనివాస్, పాత యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్‌కు దక్కని మంత్రిపదవి



**హైదరాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త**
రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్‌లో సుమారు కోటి జనాభా. అంటే రాష్ట్ర జనాభాలో మూడో వంతు అన్నమాట. అయినా రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో గ్రేటర్‌కు చోటు లభించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తాకింది.రాష్ట్రమంతా ఆపార్టీ ఘన విజయాన్ని సొంతం చేసుకొన్నా నగరంలో చతికిలపడింది. గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో ఏ నియోజకవర్గంలోనూ ఆపార్టీ ప్రభావం చూపలేకపోయింది.దీంతో గ్రేటర్ హైదరాబాద్‌కు మంత్రి పదవి దక్కకుండా పోయింది.
తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డి మంత్రి వర్గం కూర్పును కూడా సమతుల్యత పాటించినా గ్రేటర్ పరిధిలో ఒక్కరికి కూడా మంత్రిపదవి లభించకపోవడంపై పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీపరంగా అభ్యర్థులు గెలవనే లేదు. ఎక్కువగా బిఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారు. గ్రేటర్ వ్యాప్తంగా 24 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ 16 సీట్లు సాధించగా 7 స్థానాల్లో ఎంఐఎం, ఒక్క స్థానంలో బిజెపి గెలుపొందింది. పార్టీ గెలవకపోయినా గ్రేటర్‌పరిధిలో ఒక్కరికయినా ప్రాతినిధ్యం కల్పించి ఉంటే బాగుండేదని పార్టీలోనే నిరసనలు బయలుదేరాయి. రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో మరో 9 మంది వరకూ అవకాశం ఉన్నందున రెండోదశ విస్తరణలో అయినా సరే ఎమ్మెల్సీ అవకాశం కల్పించే వెసులుబాటు కల్పిస్తూ గ్రేటర్ పరిధిలో కనీసం ఇద్దరికి కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.నగర శివారు ప్రాంతం ఇబ్రాహీంపట్నం నుంచి ప్రాతినిధ్యం వహించిన మల్‌రెడ్డి రంగారెడ్డిని మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తారని అంతా అనుకున్నా చివరి నిమిషంలో పక్కనపెట్టడం గమనార్హం.దీంతో ఆపార్టీ శ్రేణులను నిరాశపర్చింది.
గత సమైక్యాంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాల్లో దానం నాగేందర్, ముఖేష్‌గౌడ్ వంటి సీనియర్లు మంత్రులుగా ప్రాతినిధ్యం వహించారు. కెసిఆర్ కేబినెట్‌లో కూడా గ్రేటర్‌నుంచి మహమూద్ ఆలీ, తలసాని శ్రీనివాసయాదవ్,సబితా ఇంద్రారెడ్డి వంటి వారితో పాటు శివారు ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించిన మల్లారెడ్డిలు మంత్రులుగా కొనసాగారు. తెలంగాణ ఆవిర్భవించిన పదేళ్లకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అందులోను యువ డైనమిక్ నాయకుడిగా పేరున్న రేవంత్‌రెడ్డి అన్నివర్గాలతోను మంచి సంబంధాలున్న వ్యక్తి. గ్రేటర్‌తో సుదీర్ఘపరిచయాలు కలిగి ఉన్న నాయకుడు. అందువల్లనే అభ్యర్థులు కనిపించకపోయినా కనీసం ఒకరిద్దరికి గ్రేటర్‌నుంచి ప్రాతినిధ్యం కల్పించాలని పార్టీనుంచే డిమాండ్ వస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం 24 వరకూ నియోజకవర్గాలున్నాయి.ఈక్రమంలో మంత్రివర్గంలో కనీసం ఇద్దరికి ప్రాతినిధ్యం తప్పక కల్పించాల్సి ఉంటుంది. దీనిపై కాంగ్రెస్ పెద్దలు కూడా సమాలోచనలుచేయాలి. మున్సిపల్, కార్పొరేషన్ల ఎన్నికల్లో పార్టీ మరింత నిలదొక్కుకోవాలంటే గ్రేటర్‌పరిధినుంచే భాగస్వామ్యం అత్యధికంగా ఉండాలి. సుమారు 150 మందివరకూ కార్పొరేటర్లు ఉన్న గ్రేటర్‌నుంచి ప్రాతినిధ్యం లేకపోవడంవల్ల పార్టీకి బలంలేదన్న ప్రచారం కూడా మరో వైపు అధినేతలకు చేరుతున్నది. అందుకోసం అయినా కూడా పార్టీ గ్రేటర్‌పరిధిలో మంత్రిపదవులు అర్హులైన నాయకులకు కల్పించాలని కోరుతున్నారు. గ్రేటర్ అంటే ఒకవిధంగా రాజధానికిందకే వస్తుంది. నిత్యం రాష్ట్రం నలుమూలలనుంచి పార్టీ నాయకులు, వ్యాపార వేత్తలు అనేకమంది వస్తుంటారు.పోతుంటారు. రాజకీయ హంగామా కూడా ఇక్కడే ఎక్కువ. పాలనాయంత్రాంగం దండిగా ఉండే జిల్లా కలెక్టరేట్లు, సచివాలయం, డైరెక్టరేట్లు వంటివి ఇక్కడే ఉంటాయి.
ఇలాంటి మహానగరం నుంచి ఒక్కరికి కూడా తొలికేబినెట్‌లోప్రాతినిధ్యం లేకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# సంక్రాంతి రైళ్లు అప్పుడే ఫుల్



**తార్నాక, డిసెంబర్ 7,ప్రభాతవార్త:**
సంక్రాంతి పండుగకు ఏపికి వెళ్లాలనుకునే వారికి ఈ సారి కూడా రిజర్వేషన్లు దొరకడంలేదు. రెండు నెలల ముందే ఇటు వైపు వెళ్లాలనుకునే వారికి సీట్లన్ని నిండిపోయి రిజర్వేషన్లు దొరకడంలేదు. ఆంధ్రవైపు వెళ్లే రైళ్లని ఫుల్ అయిపోయాయి. సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో ఇప్పటికే రిజర్వేషన్లు ఫుల్ అయ్యాయి. ఏ రైలు చూసినా వందలాది మంది వెయిటింగ్ లిస్ట్ కనిపిస్తోంది. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు, విశాఖ వందే భారత్, గరీబ్ రథ్ రైళ్లలో రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రయాణికులు రైల్వేపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రైల్వే స్టేషన్లలో టికెట్ రిజర్వేషన్ కోసం వెళితే ఏ రైలుకైనా వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్టులు ఉంటున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రైళ్లకు రిగ్రెట్ అని కూడా వస్తోందని పేర్కొంటున్నారు. ఏపికి వెళ్లే రైళ్లకు రెండు నెలల ముందే రిజర్వేషన్లు పూర్తి అయినట్లు వస్తుందని పలువురు పేర్కొంటున్నారు. లాంగ్ వెయిటింగ్ లిస్ట్ ఉన్నా ఇంకా నెల రోజుల సమయం ఉండటంతో రిజర్వేషన్ వస్తుందనే ఆశతో టికెట్లు బుక్ చేసుకుంటున్నారు.కాని రిజర్వేషన్లు దొరకడం లేదు. దక్షిణ మధ్యరైల్వే ప్రయాణికుల కోసం కొన్ని ప్రత్యేక రైళ్లను నడుపుతుంది కాని పండుగ రద్దీకి అనుగుణంగా నడుపడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.రైల్వే డిపార్ట్‌మెంట్ అదనపు బోగీలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**జనవరి14,15,16 తేదీల్లో రిజర్వేషన్లు ఫుల్**
జనవరి 14 నుంచి 16 వరకు సంక్రాంతి పండుగ దృష్ట్యా రైళ్లు ఇప్పటికే పూర్తిగా బుకింగ్‌తో నిండిపోయాయి. సికింద్రాబాద్ నుంచి విశాఖ వైపు వెళ్లే రైళ్లకు విశాఖ, గోదావరి, జన్మభూమి, ఫలక్‌నూమా, వందే భారత్, ఈస్ట్‌కోస్ట్, జన్మభూమి, గరీభ్‌రథ్‌తో పాటు చెన్నై, ముంబాయి, బెంగళూరు నుంచి ఒడిశా వైపు వెళ్లే రైళ్లకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఈ సారైనా పండుగ రద్దీని దృష్టిలో పెట్టుకొని అదనపు బోగీలను ఏర్పాటు చేయాలని ప్రత్యేక రైళ్లను నడుపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# రావి ఆకుపై సీఎం బొమ్మ

**అల్వాల్, డిసెంబరు 7 ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో ఆయన చిత్రాన్ని రావి ఆకుపై ఆవిష్కరించాడు చిత్ర కళాకారుడు.అల్వాల్‌కు చెందిన సూక్ష్మ కళా చిత్రకారుడు ప్రదీప్ రేవంత్ రెడ్డి చిత్రాన్ని రావి ఆకుపై చిత్రీకరించడం జరిగింది. సీఎంకు ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



రావి ఆకుపై సీఎం రేవంత్‌రెడ్డి బొమ్మ గీసిన దృశ్యం

# కాలిపోయిన,దెబ్బతిన్న ఇండ్లను సందర్శించిన ఎమ్మెల్యే తలసాని


**-బాధితులకు వ్యక్తిగత ఆర్థిక సహాయం అందజేత**



వెంగళరావు నగర్‌లో అగ్ని ప్రమాదానికి గురైన ఇంటిని పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న మంత్రి తలసాని.

**బేగంపేట డిశంబరు7,ప్రభాతవార్త**
ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన ఇండ్లను మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం పరిశీలించి బాధితులకు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించారు.రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని వెంగళరావు నగర్‌లోని అంగన్ వాడీ టీచర్ రమ ఇల్లు 5వతేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి ఇంట్లోని వస్తు సామాగ్రి అంతా కాలిపోయింది.దీంతో నిరాశ్రయులయ్యారు.విషయం తెల్సుకున్న తలసాని గురువారం ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని సందర్శించి వివరాలు తెల్సుకున్నారు.అగ్ని ప్రమాదం సమయంలో పక్కనే ఉన్న ఇళ్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి.వాటిని కూడా తలసాని పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు.ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడతంతో ప్రాణనష్టం తప్పిందని స్థానికులు తలసానికి వివరించారు.అనంతరం తలసాని శ్రీనివాస్‌యాదవ్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.ఆయన వెంట మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్,కొసికె కిరణ్మయి.బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,నాయకులు శ్రీహరి,కిషోర్,బస్తీ వాసులు మల్లేష్,ఝాన్సీ, ఆషారాణి,రాజు,నర్సి ంగ్,,చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# కనులపండువగా సీతారామ కళ్యాణం



సీతారామ కళ్యాణం నృత్యరూపకంలో ఒక దృశ్యం

**రవీంద్రభారతి, డిసెంబరు 7 ప్రభాతవార్త :** గోమాత-రాష్ట్రమాత ప్రతిష్ఠా ఆందోళన్ సర్వ్‌దళీయ్ గౌరక్ష మంచ్-గో సంరక్షణ సమితి, హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సీతారామ కళ్యాణం, అన్నకూట్ 56 భోగ్ బండార తదితర పలు సాంస్కృతిక ప్రదర్శనలు కన్నుల పండువగా జరిగాయి. ముందుగా గౌపూజ-చప్పన్ భోగ్; అన్నకూట్ బండార; కృష్ణ-గౌ కూచిపూడి నృత్యం; నవదుర్గ అవతారలీల పర్యావరణ రక్షణ నృత్యనాటికలతోపాటు 40మంది తెలుగు సినీ జూనియర్ కళాకారులచే సీతారామ కళ్యాణం నృత్యరూపకం విచ్చేసిన అశేష ప్రేక్షకులకు నయనానందకరం కావించింది. ముఖ్యపాత్రల్లో విష్ణుగా మధు, లక్ష్మీదేవిగా సరయు, రాముడు మేఘన, సీత వైష్ణవి, దశరథుడు కృష్ణ, కౌసల్య ప్రవళిక, సుమిత్ర సరయు, కైకేయి శివాణి, జనకుడు వెంకటేశ్వరరావు, విశ్వామిత్రుడు శివరామకృష్ణ, వశిష్టుడు రవీంద్రనాథ్, రావణాసురుడు ఓంశ్రీప్రజ్ఞ, లక్ష్మణుడు సృజన, భరతుడు మాన్యశ్రీ, శత్రుఘ్నుడు మౌనిక తదితరులు అద్భుతంగా నటించి ప్రదర్శనను రక్తికట్టించి ఆహుతులను మెప్పించారు. చివరిగా జరిగిన కవిసమ్మేళనం ఆకట్టుకుంది.

# విజయ డెయిరీ అధికారుల నిర్లక్ష్యంతో కార్మికుడి మృతి

**-ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మరో కార్మికుడు**
**-వరుసగా పాల ట్రేల చోరీలు -పట్టించుకోని ఉన్నతాధికారులు**



మృతి చెందిన బాయిలర్ ఫైర్ మెన్ మనోజ్ కుమార్ (ఫైల్)



ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న శంకర్ (ఫైల్)

**తార్నాక, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**
లాలాపేట్ విజయ డెయిరీ అధికారుల నిర్లక్ష్యం... పర్యవేక్షణ కారణంగా ఓ నిండు ప్రాణం బలైపోగా మరో వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. అధికారుల నిర్లక్ష్యంగా కారణంగానే తన భర్త మృతి చెందాడని సంభందిత కాంట్రాక్టర్, ప్రభుత్వం తమను ఆదుకోవాలని మృతుడి బార్య తన ఆవేదన వ్యక్తం చేసింది. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని వారిని ఎవరు చూకోవాలని రోదిస్తూ తన ఆవేదనను వెలుబుచ్చింది. ఉస్మానియా యూ టనివర్సిటీ ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు, విజయ డెయిరీ కార్మికుల కథనం ప్రకారం..... లాలాపేట్‌లోని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య (విజయ డెయిరీ)లో బాయిలర్ సెక్షన్‌లో క్యాప్సన్ మ్యాన్ పవర్ ఎజన్సీ ద్వార కొంత మంది కార్మికులు ఇందులో పనిచేస్తున్నారు.అందులో భాగంగా భీహార్ రాష్ట్రానికి చెందిన సంజయ్ కుమారుడు మనోజ్ కుమార్ (30) ఫైర్‌మెన్‌గా గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు. ఇదే సెక్షన్‌లో బాయిలర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న శంకర్(35) విధుల్లో బాగంగా బుధవారం రాత్రి వీరిద్దరు డెయిరీ ప్లాంట్‌కు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. తెల్లవారు జాము మూడు గంటల వరకు తోటి కార్మికులతో మాట్లాడిన తరువాత వీరిద్దరు అక్కడే ఉండే ఓ గదిలోకి వెళ్లారు. చలి ఎక్కువగా ఉండటంతో మంటపెట్టుకొని కాపుకునేందుకు వెళ్లి నిద్రలోకి జారుకొనగా ఊపిరాడక సంజయ్ మృతి చెందవచ్చని అంటుండగా మరి కొందరు మాత్రం అందులో నిద్రపోతుండగా పాము కరువడంతో సంజయ్ కుమార్ మృతి చెందాడని శంకర్ అపస్మారక స్థితిలో పడపోయాడని అంటున్నారు. మరో వైపు ఉదయం ఆరు గంటల ప్రాంతంలో ఉదయం డ్యూటీకి వచ్చిన తోటి కార్మికులు గదిలోకి వెళ్లిచూడగా సంజయ్ మృతి చెంది కనిపించాడని శంకర్ ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. డ్యూటీలో ఉన్న కార్మికులు ఏమీ చేస్తున్నారని పర్యవేక్షించాల్సిన జీఎం, ఏజీఎం లేదా సంబంధిత అధికారులు లేకపోవడంతోనే మనోజ్ మృతి చెందాడని తోటి కార్మికులు పేర్కొన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవలసిన భాధ్యత విజయ డెయిరీపై ఎంతైనా ఉందని కార్మికులు పేర్కొంటున్నారు. విజయ డెయిరీలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఏజెన్సీల ద్వార వచ్చి మ్యాన్ పవర్ ఏజెన్సీలు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు.

**డెయిరీలో పాల దొంగలు.....**
విజయ డెయిరీలో గత రెండు నెలల క్రితం వరుసగా ఫ్యాక్టరీ నుంచి బయటకు వెళ్లే పాల డీసీఎం లోడులల్లో పాల ట్రేలు ఎక్కువగా దొంగతనంగా తీసుకెళ్లినా వారిపై నేటికి ఎలాంటి చర్యలు లేవు. సెక్యూరిటీవారు చెక్‌చేసి పాల ట్రేల్ ఎక్కువగా తరలిస్తున్నవారిని పట్టుకొని అధికారులకు అప్పగించినా జీఎం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.కేవలం నామమాత్రపు ఫైన్లు వేసి తిరిగి అదే ఎజెన్సీకి వత్తాసు పలుకుతున్నారు. కనీసం దొంగలను పోలీసు వారికి కూడా అప్పగించడంలేదనే ఆరోపనలు ఉన్నాయి. ఇప్పటికైనా డెయిరిలో జరుగుతున్న అవకతవకలపై ఎండీ చర్యలు తీసుకోవాలని పలువురు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## నూతన సిఎం, మంత్రివర్గానికి అభినందనలు

**వికారాబాద్ టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం**

**కోట్‌పల్లి, డిసెంబరు 7, ప్రభాతవార్త;** నూతన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వారి మంత్రి వర్గానికి అభినందనలు అని జిల్లా రాష్ట్రల విద్యాభివృద్దికి సహకరిస్తాం అదే విధంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హమీలను అమలు చేయాలని వికారాబాద్ జిల్లా టీఎస్‌యు టీఎఫ్ అధ్యక్షులు సిఎచ్ వెంకటరత్నం అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం లో జిల్లాలో ప్రభుత్వం విద్య అభివృద్ది కార్యక్రమాలకు చేపట్టే కార్యక్ర మాలకు టీఎస్‌యుటీఎఫ్ ఎల్లవేళ సహకరిస్తుందన్నారు. ఉపాధ్యా యుల సమస్యలపై ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హమీలన్నిటిని వీలైనంత త్వరగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సం ఘాల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల న్నారు. గత ప్రభుత్వం మాదిరిగా రాజరికంగా కాకుండా ప్రజాస్వా మ్య పద్దతిలో వ్యవహరించి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కరం చూపాలని ఆయన ప్రభుత్వాని కోరారు.

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు అభినందనలు

**కోట్‌పల్లి, డిసెంబరు 7, ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో వికారాబాద్ ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్‌కు అసెంబ్లీ స్పీకర్‌గా బాద్యతలను పార్టీ పెద్దలు అప్ప గించడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ మాట్లాడుతూ. వికారాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రసాద్‌కుమార్ గతంలో టెక్స్‌టైల్ శాఖ మం త్రిగా పని చేశారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2008,లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచా రన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి గా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి హయం లో చేనేత జౌళిశాఖ మంత్రిగా పని చేశారన్నారు. 2023, ఎన్నికలో విజయం సాధించడంతో మరోసారి అయనకు కాంగ్రెస్ పార్టీ తెలం గాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా సముచిత స్థానం దక్కడంతో చాలా సంతోషకరంగా ఉందని పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## పంచాయతీ కార్మికుడి వివాహానికి పుస్తెమెట్టెలు అందజేత



పుస్తెమెట్టెలతోపాటు నూతన వస్త్రాలు అందజేసిన సర్పంచ్ ఏనుగు కావేరి దంపతులు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** మండలంలోని అవు శాపూర్‌లో పంచాయతీ కార్మికుడు లక్ష్మణ్ వివాహం సందర్బంగా గ్రా మ సర్పంచ్ దంపతులు పుస్తె మెట్టెలతో పాటు నూతన వస్త్రాలు అం దజేసి పెళ్లికుమారుడ్ని చేసిఆశీర్వదించారు. పంచాయతీ కార్మికుడు వివాహం పురస్కరించుకుని గురువారం గ్రామ సర్పంచ్ ఏనుగుకా వేరిమహేశ్వందర్ రెడ్డి దంపతులు పెండ్లికొడుకు ఇంటికి వెళ్లి పుస్తె మెట్టె లతో పాటు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంపతులతో పాటుసాయిలు పాల్గొన్నారు.

## సీఎం ప్రమాణ స్వీకారానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో గురువారం జరిగిన ఎనుముల రేవంత్ రెడ్డి సీఎం పద వీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఘట్‌కేసర్ మండలంతో పాటు పోచా రం మున్సిపల్ నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్. శ్రీనివా స్‌రెడ్డితో పాటు మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఏర్ర మాధవి, నాయ కులు ఏర్ర రాజు, ఘట్‌కేసర్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్, పార్టీనాయకుడు కవాడీ మాధవరెడ్డి, సందీప్ రెడ్డి తదితరులున్నారు.

## నేటి నుంచి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 7,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరి గూడ మండలంలోని వనంపల్లి గ్రామ పంచాయితీలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను శుక్రవారం నుంచి ప్రారంబిస్తున్నట్లు సర్పంచ్ కవితగోపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిఎపారు. ఈ నెల 8వ తేది నుంచి 10వ తేది వరకు గ్రామంలో పూజ కార్య క్రమాలు కొనసాగుతాయయని ఆమె పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నా యకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆమె కోరారు.

## రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన మధుసూదన్ రెడ్డి

**యాచారం డిసెంబరు7, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి అయిన తరువాత మొదటి సారి ఢిలీ నుండి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బేగంపేట ఎయిర్‌పోర్టులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి చిలుక మధుసూదన్ రెడ్డి పుష్పగుచ్ఛం అంద జేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**ఆదిభట్ల డిసెంబరు7, ప్రభాతవార్త :** కుందేళ్ల వేటకు వెళ్లిన ఒక యువ కుడు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చేటుచేసుకుంది. ఆదిభట్ల సమీపంలోని మీర్‌పేట్ వినాయక హిల్స్‌కు చెందిన శివ శంర వరప్రసాద్ మరియు అతని ముగ్గురు స్నేహితులతో కలిసి బుధవారం ఆదిభట్ల పరిధిలోని కుర్మగూడ శివారులో కుందేలును పట్టేందుకు వెళ్లారు అదే గ్రామానికి చెందిన రైతు అనంత రెడ్డి పొలానికి పందుల బెడద ఉండడంతో వాటిని అరికట్టేందుకు పొలం చుట్టూ ఇనుపకంచేను అమర్చి విద్యుత్ సరఫరా చేశాడు. కుందేలు వేటకు వెళ్లిన శివ శంకర వరప్రసాద్ చూసుకోకుండా కంచేను తాకడంతో విద్యుత్ షాక్ వల్ల అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదాన ప్రసాదం

**షాబాద్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో గత 20 రోజులుగా అయ్యప్ప భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 21వ రోజు అన్నదా నం నిర్వహించారు. ఈకార్యక్రమానికి షాబాద్ జడ్పీటీసీ పట్నం అవి నాష్‌రెడ్డి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుస్వామి గోపాల్‌రెడ్డి, అయ్యప్పస్వాములు ఉన్నారు.



అన్నప్రసాదం భుజిస్తున్న అయ్యప్ప స్వాములు

## సిఎం ప్రమాణస్వీకరణ సభకు తరలిన నాయకులు



సీఎం సభకు తరలి వెళుతున్న కాంగ్రెస్ నాయకులు

**కొందుర్గు, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఎనుముల రేవంత్‌రెడ్డి సభను చూడటానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. గురువారం ఉదయం నుంచే వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు వాహనాలకు పార్టీ జెండాలు కట్టుకొని మండల కేంద్రానికి చేరుకొని నినాదాలు చేసుకుంటూ హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియానికి తరలివెళ్లారు. ఇంకా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి నా యకులు కావలి యాదయ్య, మల్లేష్‌గౌడ్, బోగిగ నరేం దర్, రాములుగౌడ్, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, జీబీ కృష్ణా, రామకృష్ణగౌడ్, గోవర్ధన్‌గౌడ్ తదితరులు వెళ్లారు. రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకరణ సభకు తరలిన నాయకులు.

### షాద్‌నగర్ నుంచి 5 వేలకు పైగా..

**షాద్‌నగర్, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :** తెలంగాణరాష్ట్ర 2వ ముఖ్యమంత్రిగా గురువారం మధ్యాహ్నం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసే సభకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సుమా రు 5వేలకు పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు బాల్‌రాజ్‌గౌడ్, మధురాపూర్ ఎంపీటీసీ భార్గవ్‌కు మార్‌రెడ్డి ఆధ్వర్యంలో గంట్లవెల్లి, శేరిగూడ, మధురాపూర్ గ్రామాల నుంచి సుమారు 100మందికిపైగా నాయకులు సభకు తరలి వెళ్లారు. ఈ సందర్బంగా వారు మాట్లాడు తూ షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకరణ సభకు భారీగా తరలి వెళ్తున్నామని, కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు,, అధిక సంఖ్యలో వెళ్లడం జరుగు తుందని వారు తెలిపారు. తరలివెళ్లిన వారిలో పుల్లారెడ్డి, శ్రీనివాస్, హరీశ్వర్‌రెడ్డి, సతీష్‌ముదిరాజ్, వెంకటేనా యక్, రాజు తదితరులు ఉన్నారు.



హ్యాట్రిక్ విజయం సాధించిన బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి గీతపారిశ్రామిక సంఘం సభ్యులు

## ఎమ్మెల్యే కాలె యాదయ్యకు గీతపారిశ్రామిక సంఘం శుభాకాంక్షలు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** చేవెళ్ల శాసనసభ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రి క్ కొట్టడంతో ఆయనకు శంకర్‌పల్లి గీతపారిశ్రామిక సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు వారు ఎమ్మెల్యే కాలె యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజ కవర్గంలో ప్రజలకు ఆయన చేసిన మంచి పనులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే మూడోసారి గెలిపించాయని కొనియాడారు. మంచి ఆయురారోగ్యాలతో జీవించి, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. శంకర్‌పల్లి గీతపారిశ్రామిక సంఘం సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లేమూరులో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



రేవంత్‌రెడ్డి సిఎంగా ప్రమాణం చేసిన సందర్భంగా లేమూరు గ్రామంలో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**కందుకూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి పదవీబాధ్యతలు తీసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని మండల పరి దిలోని లేమూరు గ్రామంలో కాంగ్రెస్ శ్రేనులు పటాకులు కాల్చి మిటాయిలు పంచు కుని సంబురాలు జరుపుకున్నారు. మండల ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు మూల హన్మంత్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చేర్మెన్ కె పాండురంగారెడి, మండల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు అందుగుల సత్యనారాయణల ఆద్వర్యంలోన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతు పోరాడి సాదించుకున్న తెలం గాణలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనలో తెలంగాణ ప్రజల అకాంక్షలు సంపూర్ణంగా నెరవేరు తాయని ప్రజా పాలనలో రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి సాదించి దేశానికే అదర్శం గా నిలుస్తుందని వారు అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూల ఇంద్రారెడ్డి, సుదా కర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవీందర్, నర్సింహ్మ, రాములు పాల్గొన్నారు.

## జిల్లాకు మంత్రి వర్గంలో చోటు

**మంత్రిగా పొన్నం ప్రభాకర్ ప్రమాణస్వీకారం**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట జిల్లాకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కింది. జిల్లాలోని హుస్నాబాద్ నియోజక వర్గం నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలు పొందిన పొన్నం ప్రభాకర్‌కు మంత్రివర్గంలో చోటుదక్కింది. గురువారం ఎల్బీ స్టేడియంలో మంత్రిగా ప్రమాణ సీ స్వకారం చేసిన పొన్నం ప్రభాకర్ కు సిఎం రేవంత్‌రెడ్డి తన కెబినేట్‌ల్ చోటు కల్పించారు. హుస్నాబాద్ నియోజకవర్గ ం నుంచి గెలుపొందిన పొన్నం ప్రభాకర్ మొదటిసారి మంత్రి వర్గంలో చోటుదక్కించుకున్నారు. 2009లో పునర్ విభజనలో భాగంగా కరీంనగర్ జిల్లా ఇందుర్తి నియోజకవర్గాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం ఏర్పాటు చేశారు. 2009లో ఏర్పడిన హుస్నాబాద్ నియోజక వర్గం నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి ప్రవీణ్‌రెడ్డి గెలుపొందారు. అనంతరం రెండుమార్లు 2014, 2018 బిఆర్ఎస్ నుంచి సతీష్‌కుమార్ గెలుపొందిన విషయం తెలిసిందే. కాగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్ గెలుపొంది రాష్ట్ర కెబినేట్ లో చోటు దక్కించుకున్నారు. పొన్నం ప్రభాకర్‌కు జిల్లా నుంచి మంత్రి వర్గంలో చోటు దక్కడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## కేతకి ఆలయంలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి పూజలు

**ఝరాసంగం, డిసెంబరు 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో దక్షిణ కాశీగా భక్తుల పూజలందుకుంటున్న పార్వతీదేవి సమేత కేతకి సంగ మేశ్వరస్వామి ఆలయాన్ని గురువారం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి సదాశివ కానోజిపాటిల్ దర్శించుకున్నారు. న్యాయమూర్తికి అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా న్యాయమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు న్యాయమూర్తిని ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బసయ్య స్వామి, సంగయ్యస్వామి, రికార్డుఅసిస్టెంట్ వీరన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో బిల్లులు రావడం లేదని సర్పంచ్‌ల ఆవేదన

**బెజ్జంకి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** అభివృద్ధికి అప్పులు చేసి మరీ ఖర్చులు చేశామని తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయే తప్ప గత ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదని గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు అవే దన వ్యక్తం చేశారు. ఎంపిపి లింగాల నిర్మల అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల సర్పంచ్‌లు సగానికి పైగా హాజరు కాలేదు. కేవలం 11 మంది మాత్రమే హాజరు అయ్యారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బిల్లులను మాత్రం తూచాతప్పకుండా చెల్లిస్తూ అభివృద్ధికి పెట్టుబడి పెట్టిన తమ బిల్లులను నిలిపివేయడం సరికాదన్నారు. క్రీడా ప్రాంగాణాలకు బిల్లురావాల్సి ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా వచ్చేలా చూడాలని సర్పంచ్ విన్న వించారు. కాగా బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం చేస్తుండడంతో పలువురు సర్పంచ్‌లు అసంతృప్తితో సమావేశానికి హాజరు కాలేదని తెలిసింది. సమావేశంలో ఎంపిడిఓ దమ్మని రాము, ఎఎంసిచైర్మన్ కచ్చు చంద్రకళ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**మిరుదొడ్డి, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతే శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా గురువారం దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బక్కి వెంకటయ్యతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైనా ప్రభాకర్‌రెడ్డిని ఆలయ ధర్మకర్త భాస్కరరావుశర్మ ఆశీర్వచనంతో పాటు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ స్వామివారి అశీస్సులతో నియోజక వర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అకాంక్షించారు. అయన వెంట సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, దుబ్బాక పిఎసిఎస్ చైర్మన్ కైలాసం, బిఆర్ఎస్ శ్రేణులు బోరం రాజేశ్వర్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచు అంజనేయులు

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**శామీర్‌పేట, డిసెంబరు 7, ప్రభాతవార్త** లక్ష్మాపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించగ ఈ శిబిరాన్ని లక్ష్మాపూర్ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు పాల్గొని ప్రారంభించారు. ఆ తరువాత రోగులకు ఉచితంగ మందులను ఆయన పంపిణీ చేశారు. దీనిలో బిపి, షుగర్, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, బీజకుట్టు, గడ్డలు, కనతలు, థైరాయిడ్, గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ల నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి వాటికి పరీక్షలు చేసి మందు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, గ్రామపంచాయతీ వార్డుసభ్యులు, గ్రామస్థులు పలువురు పాల్గొన్నారు. అయితే ఈశిభిరంలో 110మందికి షుగర్, బిపి పరీక్షలు చేయటం జరిగిందని వైద్యులు తెలిపారు. ఆపరేషన్ అవసరం ఉన్న వాళ్లకు 32మందిని రెఫర్ చేయటం జరిగిందన్నారు. వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచితంగ ఆపరేషన్లు చేయటం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు ఇమ్రాన్, శిరీష, రవి బాబు, కృష్ణ, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, బాలకృష్ణ, మీరా తదితరులు పాల్గొన్నారు.

## పోషకుడి ప్రాణాలు కాపాడేందుకు ప్రాణదాతలుగా ముందుకు రండి

**కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్**



ఆర్థిక సాయం అందజేస్తున్న కౌన్సిలర్

**కొత్తూర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** ఒక నిరుపేద కుటుంబానికి అండగా ఉండి కుటుంబ పోషణకు ప్రాణాలు కాపాడుకునేందుకు చేయూతనందించి ప్రాణదాత లుగా ముందుకు రండి అని కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ అన్నా రు. కొత్తూర్ పురపాలికలోని కనకదుర్గ వైన్స్ బిల్డింగ్ పైన ఒక నిరుపేద కుటుం బ జీవనోపాధి కోసం ప్రొద్దటూర్ లావణ్యభరత్‌కుమార్ అనే దంపతులు గత కొంతకాలంగా బతుకుదెరువు కోసం వచ్చి కొత్తూర్‌లోనే స్థిరపడిపోయారు. వారికి ఒక చిన్న పాప భర్తకు పెద్ద దిక్కు ఎవరు లేకపోవడంతో కుటుంబం వారంతా అతనిపైన ఆధారపడి ఉంది. భార్య బయటకు వెళ్లలేని పరిస్థితి, భర్త రోజు కూలీ పనిచేస్తూ వంటి చేతితో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంతలోనే కుటుంబ పోషకుడిపై కాలం పగబట్టింది. అంతలోనే అనారోగ్యం పాలయ్యాడు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితి, ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో సుమా రు 1,50,000 నుండి రెండు లక్షల వరకు ఖరు ్చ వస్తుందని వైద్యులు తెలి పారు. వారికి ఆసుపత్రిలో డబ్బు కట్టే స్థోమత లేదు. ఎవరైనా దాతలు వచ్చి తన భర్తను కాపాడాలంటూ ఆమె వేడుకుంటుంది. దీంతో వెంటనే స్పందించిన మున్సిపల్ కౌన్సిలర్ హేమదేవేందర్ తను కొంత ఆర్థిక సాయంతో పాటు బట్టలను అందజేశారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబానికి ఆసరాగా నిలవాలని దేవేందర్‌ముదిరాజ్ కోరారు.

## సిఎం ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 7, ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో గురువారం నిర్వహించిన రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్ర మార్క, మం త్రుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్ట ర్ క్యాంప్ కార్యాలయంలోని టివిలో కలెక్టర్ డాక్టర్ శరత్, అదపు కలెక్టర్ మా ధురి, జిల్లా అధికారులు వీక్షించారు,

## సిద్దిపేట ప్రజల ప్రేమను గుండెల్లో పెట్టుకుంటా

**ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట ఎమ్మెల్యేగా ఏడోసారి బరిలోకి దిగి భారీమెజార్టీతో గెలుపొంది మొదటి సారి సిద్దిపేటకు విచ్చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రా వుకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్న హరీష్‌రావును నియో జకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు, ప్రజలు పెద్దసంఖ్య లో తరలివచ్చి పుష్పగుచ్చాలు అందించడంతో పాటు శాలువాలు కప్పి శుభాకాం క్షలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు ప్రజాప్రతి నిధు లు, నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావడంతో కిక్కిరిసిపోయింది. తనను కలవడా నికి వచ్చిన వారితో ఎమ్మెల్యే హరీష్‌రావు అప్యాయంగా పలకరిం చారు.

### తుది శ్వాస వరకు సిద్దిపేట ప్రజా సేవలో ఉంటా...

తుది శ్వాస వరకు సిద్దిపేట ప్రజా సేవలోనే ఉంటానని ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాల యంలో ప్రజాప్ర తినిధులు, నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ఉద్యమ నాటి నుంచి నేటీ వరకు సిద్దిపేట ప్రజలు చూపిన అప్యాయత మరువలేనిదన్నారు. సిద్దిపేట ప్రజల కుటుంబ సభ్యునిలా మీ సేవలో ఉన్నానని తెలిపారు. ప్రజల ప్రేమ నా గుండెల్లో పెట్టుకుంటన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**శివ్వంపేట, డిసెంబర్7 ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలకు చెందిన రెండు కుటుంబాలను ఆదుకున్న శివ్వంపేట మాజీ సర్పంచి పులి మామిడి స్రవంతి నవీన్‌గుప్త ఉదార స్వభావమిది. వివరాలు ఇలా ఉన్నాయి.. శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన మ్యాక బాలమణి గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్రవంతి నవీన్ గుప్త వారి కుటుంబాన్ని పరామర్శించి అప్పటికప్పుడే 10 వేల రూపాలయ ఆర్థిక సహాయం అందజేసి నేనున్నానంటూ ధైర్యం కల్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎలుకంటి బాలీర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామస్థుల ద్వారా ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి స్రవంతి నవీన్ గుప్త 5 వేల రూపా యల ఆర్థిక సహాయాన్ని వారి కుటంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, కొడకంచి రవీందర్‌గౌడ్, భాసంపల్లి ప్రభులింగంగౌడ్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, బిచు కుంద అంజయ్య, బిజిలిపురం సత్తయ్య, వంజరి గౌరీశంకర్, వంజరి నాగభూషణం, కమలయ్యగారి వెంకటేష్, ఎలుకంటి వినోద్ కుమార్, దత్తాత్రేయ గౌడ్, బుగ్గారెడ్డి, తిరుపతిరెడ్డి, ఎలుకంటి నాగరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.



వెంకమ్మగూడలో కాంగ్రెస్ సీనియర్ నేత దరూర్ సతీష్ పాటిల్ రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా వేడుకలు జరిపిన దృశ్యం

## సిఎం రేవంత్ ప్రమాణస్వీకారానికి తరలిన నాయకులు

**నందిగామ డిసెంబర్7, ప్రభాతవార్త :** యంగ్ డైనమిక్, లెజెండరీ నేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ప్రమా ణ స్వీకారోత్సవ మహాసభకు గురువారం నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయ కు లు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. కాంగ్రెస్ జిందా బాద్, రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి...జై శంకర్ జైజై శంకర న్న అంటు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ నినాదాలు చేస్తూ భారీ వాహనాల్లో తరలివెళ్లారు. హైదరాబాద్ తరలివెళ్లిన వారిలో కాం గ్రెస్ నాయకులు నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక, మాజీ ఎంపి పి ఎం.శివశంకర్ గౌడ్, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొ మ్ము కృష్ణ, ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి, దేపల్లే కుమార్ గౌడ్, మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి, సూక్యా నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బొమ్మగల్ల నరసింహ్మా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి, మామిడి పల్లి నవీన్ గౌడ్, పసుల బుచ్చయ్య, వెంకమ్మగూడ దారూర్ సతీష్ పాటీల్, సాములయ్య, సాలయ్య, డి.వేణు, మంకాల శ్రీశైలం, రాజశేఖర్, మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్, తులసి రాంనాయక్, పాత్లవత్ శ్రీను నాయక్, రూప్‌సింగ్, శివ్వగల్ల సతీష్, శివ్వగల్ల సుమన్, బి.రాము, యాదయ్య, జ్ఞానేశ్వర్, తడకల జంగయ్య, పిట్టెల రాములు, తదితరులు వెళ్లినవారిలో ఉన్నారు.

## తమ్ముడూ నేనున్నా...

**కాంగ్రెస్ సీనియర్ నేతకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే**



నందిగామలో కాంగ్రెస్ సీనియర్‌నేత సతీష్‌ను కలిసి ఆనందం పంచుకుంటున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ డిసెంబరు7, ప్రభాతవార్త :** తమ్ముడూ సతీష్ మనం ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చింది అదరొద్దు...బెదరొదు మీకు నేనున్నానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ సీనియర్ నేతలకు భరోసా ఇస్తూ ధైర్యం నూరిపోశారు. నందిగామకు వచ్చిన ఎమ్మెల్యే శంకర్ కార్యకర్తలను కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కాంగ్రెస్ సీనియర్ నేత శివ్వగల్ల సతీష్‌ను ఉద్దేశించి మాట్లాడు తూ....ఎన్నో ఎళ్లుగా మీరు, మీ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి చేస్తు న్న సేవలు తెలుసన్నారు. మనకన్ని భవిష్యత్తులో మంచిరోజులు వస్తున్నాయని ఎవరూ బెంగ పడాల్సిన అవసరం లేదన్నారు.

## ఎమ్మెల్యే సబితారెడ్డికి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మె సత్యనారాయణ

**కొత్తూర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితాఇంద్రారెడ్డిని తన నివాసంలో కొత్తూర్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నా యకులు ఎమ్మె సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా మరోసారి గెలుపొందిన సబితాఇం ద్రారెడ్డికి పూల బొకె అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలే తన కుటుంబ అని ఓటమి ఎరగని వీరనారి మహిళ సబితాఇంద్రారెడ్డి ఎన్నో మంత్రి పదవులు చేపట్టి ప్రజాసేవ చేసిన మహోన్నతమైన నాయకురాలని ఆయన కొనియాడారు. ఆమె చేసిన పనుల వల్లే ప్రజలు మరోసారి ఆమెను గెలిపించుకున్నారన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని.. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. నియోజకవర్గంలో 2017 నుంచి 2023 వరకు సభ్యత్వం పొందిన వారిలో 60 మందికి బీమా ద్వారా రూ. 2 లక్షల చొప్పున చెక్కులు అందజేసినట్లు తెలిపారు. గురు వారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయన చిన్నకోడూరు మండలంలోని అనంతసాగర్ గ్రామానికిచెం దిన మెట్ల పర్శరాములు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెం దారు. అలాగే ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన పొన్నాల మల్లేశం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఇద్దరికి బిఆర్ఎస్ పార్టీ సభ్య త్వం పొంది కార్యకర్తగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహారించారు. పార్టీ బీమా నుంచి రూ. 2 లక్షల మంజూరు కాగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందించారు. కార్యక్రమంలో చిన్నకోడూరు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు, నెమలి సుభాష్, చామకూర లింగం తదితరులు పాల్గొన్నారు.

